
ప్రశ్న : ఈ వచనాలలో మనమేమి చేయాలి మరియు మనము ఏమి అవుతాము?

**"తన్ను ఎందరు అంగీకరించుదురో వారికందరికి... దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" యెహాను 1:12**

**"ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును". రోమా 10:13**

**"దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు; "దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేని వాడే..." మీరు నిత్యజీవము గలవారని తెలుసు కొనునట్లు ఈ సంగతులను మీకు రాయుచున్నాను. 1 యోహాను 5:12,13**




**యేసు చెప్పెను,**

"నా మాట విని నన్ను పంపినవాని యందు విశ్వాసముంచు వాడు **నిత్యజీవము** గలవాడు; వాడు **తీర్పులోనికి** రాక **మరణంలో** నుండి **జీవములోనికి దాటియున్నాడని** నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". యోహాను 5:24.

**ఎన్నిక చేసుకోవటం నీవంతు : దేవునితో ఈ విధంగా చెబుతూ, యేసు క్రీస్తును నీ రక్షకునిగా స్వీకరించుట ద్వారా నిత్యజీవాన్ని వరంగా పొందుము :**

- **సర్వశక్తిగల దేవా! తలంపు ద్వారాను, మాటద్వారాను, క్రియద్వారాను, నేను నీకు వ్యతిరేకంగా పాపం చేశాను. దీని విషయమై నేను చింతిస్తున్నాను. యేసుక్రీస్తు నా పాపాలన్నిటిని క్షమించాలని కోరుతున్నాను.**
- **నేను ఇప్పుడు ప్రభువైన యేసుక్రీస్తును నా రక్షకునిగాను, దేవునిగాను స్వీకరిస్తున్నాను.**
    - **నేను నా పాపాల నుండి, నరకాగ్ని నుండి నన్ను రక్షించమని**
    - **నేను చనిపోయినప్పుడు పరలోకానికి తీసుకెళ్ళమని మరియు**
    - **ఇప్పుడే నిత్యజీవపు వరాన్ని నా కిమ్మని ప్రభువైన యేసును అడుగుతున్నాను.**
- **ప్రభువైన యేసూ, నేను ఇప్పుడు నా హృదయం మరియు నాజీవితద్వారాన్ని తెరచి,ఎప్పటికీ నిన్ను నా రక్షకునిగాను, నా దేవునిగాను, నా స్నేహితునిగాను ఆహ్వానిస్తున్నాను. యేసు నామమంలో ప్రార్థిస్తున్నాను - ఆమెన్**

**సంతకం.** . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . **తేది :**. . . . . . . . . . . . . . .

**"నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికినీ నశింపవు"** యోహాను 10:28 అని యేసు చెప్పెను.

**1వ ప్రశ్న** : నీ పాపాల నుండి రక్షించుటకు యేసు క్రీస్తుకు ప్రార్థన చేశావా? యథార్థంగా అడిగావా? రోమా 10:13 ప్రకారము నీవేమైయున్నావని దేవుడు చెప్పుచున్నాడు? నీవు వేటి నుండి రక్షింపబడ్డావు? ఇప్పుడు నీవు చనిపోతే ఎక్కడికి వెళ్తావు? ఎందుకు? ఇప్పుడు రక్షింపబడ్డనీవు, నిత్యజీవాన్ని పోగొట్టుకునే అవకాశం వుందని అనుకుంటున్నావా? యోహాను 10:28 చూడుము. "ఎన్నిటికినీ నశింపరు" అనగా నేమి?

**"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకుని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు."** రోమా 10:9


**2వ ప్రశ్న** : నీవు దేవున్ని ఎక్కువగా ఎలా తెలుసుకోగలవు? అనుదినము బైబిలును పఠించుము ( 1 పేతురు 2:2); దేవునితో మాట్లాడు; బైబిలు బోధించు సంఘాన్నికి వెళ్ళుము (హెబ్రీ 10:24,25); వారిని క్రీస్తు ఎలారక్షించునో ఇతరులకు చెప్పుము; బాప్తిస్మము పొందుము (అ.కా 10:47,48); నీవు రక్షింపబడ్డావని ఇతరులతో చెప్పుము (రోమా 10:9) మరియు క్రీస్తు కొరకు విధేయతతో జీవించుము.

యేసు క్రీస్తును రక్షకునిగా స్వీకరించుటకు నీవు తీర్మానం చేసుకొంటే ఈక్రింది చిరునామాకు వ్రాయుము. తద్వారా యేసు క్రీస్తును గురించి మరింత ఎక్కువగా తెలుసుకొనుటకు సహాయపడే పుస్తకాలను పంపించగలం.

**రెవ.డా॥ జి.జయశేఖర్, గుడ్‌న్యూస్ బైబిల్ ట్రైనింగ్ కాలేజి, పోస్టు బాక్స్ : 1684, సికింద్రాబాద్ - 500 003.**

# కాస్త ఆగండి!

## "నిత్యత్వాన్ని ఎక్కడ గడపబోతున్నావో" కాస్త ఆలోచించుము?




# నిత్యజీవం దేవుని వరం!

# నీవు పొందావా?

**"ప్రయాసపడి భారము మోసికొనిచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి! నేను మీకు విశ్రాంతిని కలుగజేతును"** (మత్త 11:28) అని యేసు చెప్పెను.


"యెహోవా మీకు దొరుకుకాలమునందు ఆయనను **వెదకుడి;** ఆయన సమీపంలో ఉండగా ఆయనను **వేడుకొనిడి. భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను.** దుష్టులు తమతలంపులను మానవలెను. వారు యెహోవా వైపు **తిరిగిన యెడల ఆయన వారియందు జాలిపడును.** వారు తమ దేవుని వైపు తిరగిన యెడల **ఆయన బహుగా క్షమించును.** "యెషయా 55 : 6, 7

నిత్యాజీవాన్ని కలిగియున్నామని మనమెలా ఖచ్చితంగా తెలుసుకోగలం.
మనం నాలుగు విషయాలను తెలుసుకోవాలి.


## 1. అందరూ పాపం చేశారు

**"అందరును పాపం చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు". రోమా 3:23**


పాపము అనగా :




ఇష్టానికి ప్రాధాన్యత ఇవ్వటం




దేవునితో యెడబాటు




దేవుని పరిపూర్ణప్రమాణానికి సరితూగలేకపోవటం

1. వేరేదేవుడు మీకు ఉండకూడదు
2. విగ్రహాలను చేసుకోకూడదు.
3. దేవుని నామాన్ని వ్యర్థంగా ఉచ్ఛరించ కూడదు
4. విశ్రాంతి దినమును పరిశుద్ధంగా ఆచరించవలెను.
5. నీ తల్లిని దండ్రిని సన్మానింపవలెను.

6. నరహత్య చేయవద్దు
7. వ్యభిచరించవద్దు
8. దొంగిలించవద్దు
9. నీ పొరువాని మీద అబద్ధసాక్ష్యము పలకవద్దు.
10. నీపొరువానిదగు దేనినైనను ఆశింపకూడదు.

దేవుని ధర్మశాస్త్రానికి - బైబిలుకు అవిధేయత చూపుటే పాపం

◆ **దేవుని పరిశుద్ధతతో పోలిస్తే మనమంతా మహాపాపులమే.**

ప్రశ్న **1. బైబిలులో ప్రత్యక్షపరచుకున్న దేవుడు నీకు కావాలా?**


ప్రశ్న **2. పాపాన్ని విడిచి దేవుని దగ్గరకు నీవు రాగోరుతున్నావా?(పశ్చాత్తాపం)**

## 2. పాపానికి శిక్ష మరణం

**"ఏలయనగా పాపం వలన వచ్చు జీతం మరణము, అయితే దేవుని కృపావరం మన ప్రభువైన యేసుక్రీస్తు నందు నిత్యజీవము" రోమా 6:23**

**"మరణమును మృతులలోకమును, అగ్నిగుండంలో పడవేయబడును;ఈఅగ్నిగుండం రెండవమరణం" ప్రకటన 20:14**

మరణము అనగా...




మన శరీరము చనిపోయినప్పుడు.




**వివరణ :** మనమంతా పాపం చేశాము గనుక మరణమౌతామని, నరకాగ్నిపాలౌతామని దేవుని ధర్మశాస్త్రము చెబుతుంది. ఇది దుర్వార్త : అగ్నిగుండం పాలగుటకు నీకు, నాకు ఇష్టం వుండదు కదా! దీనికి తరుణోపాయంవుందా? వుంది! మనం **సత్క్రియల** ద్వారాగాని, **మతాన్ని** ఆచరించ టం వల్లగాని పొందలేని **నిత్యజీవాన్ని** యేసుక్రీస్తు ద్వారా దేవుడు ఉచితంగా అందిస్తున్నాడు.


"మీరు విశ్వాసం ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది **కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు.** గనుక ఎవడును అతిశయపడవీలులేదు." ఎఫెసీ **2:8,9.**




**వరమంటే** ఉచితంగా ఇవ్వబడే **బహుమానం**, నీవు దానిని తీసుకొనవచ్చును లేదా తిరస్కరించవచ్చును. నిత్యజీవమంటే వ్యక్తిగతంగా దేవున్ని ఇప్పుడు తెలుసుకొని, మరణానంతరం **పరలోకానికి** వెళ్ళడం. కాబట్టి మనము నరకాగ్ని పాలవుతామని దేవుని **ధర్మశాస్త్రము** చెబుతుంది. అయితే మనం పరలోకం వెళ్ళాలని **దేవుని ప్రేమ** కోరుకుంటుంది. దేవుడు ఏ విధంగా **ఉచిత క్షమాపణ** మరియు **నిత్యజీవాన్ని** ఏర్పాటు చేశాడో గమనించండి.

## 3. మన శిక్షనంత యేసు భరించాడు.

"అయితే దేవుడు మన యెడల తన **ప్రేమను** వెల్లడిపరిచియున్నాడు ; ఎట్లనగా మనం ఇంకను **పాపులమై** ఉండగానే **క్రీస్తు మన కొరకు చనిపోయెను"** రోమా 5:8




ఇప్పుడు క్రీస్తు **సర్వజనులకు రక్షకుడయ్యాడు**(పాపాన్ని భరించువాడు) **అందరూ** పరలోకం చేరుటకు **ద్వారం** తెరువబడింది. అయితే మనం పరలోక ప్రవేశం ఎలా చేయగలం? ఎవరైతే,

యేసు **మానవాళికంతటికి రక్షకుడు.** నీ **రక్షకుడిగా** వుండటానికి ఇప్పటికీ ఆయన **అందుబాటులో వున్నాడు.**

**గమనిక :** దేవుడు మన గత, ప్రస్తుత, మరియు భవిష్యత్ పాపాలన్నిటిని **తీసుకొని,** వాటిని **క్రీస్తు మీద** పెట్టాడు. మన అతిక్రమములను ఆయన భరించాడు.

**"మనమందరము గొఱ్ఱెలవలె త్రోవతప్పిపోతిమి... యెహోవా మనందరి దోషములను అతని మీద మోపెను. యెషయా 53:6**

మనం అగ్నిగుండంలో నిత్యనాశనము కాకుండా, సిలువలో యేసు మనందరి కొరకు పూర్తి శిక్షను భరించాడు.

**"మన యతిక్రమక్రియలను బట్టి అతడు గాయపర్చబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను." యెషయా 53:5**

**(4) (అ) యేసు క్రీస్తు**

◆ కుమారుడైన దేవుడని (నూరుశాతం దేవుడు, నూరుశాతం మానవుడు)


◆ మన పాపాలకై చనిపోయాడని (మన స్థానంలో )


◆ మరణించి మరణంలో నుండి తిరిగి లేచాడని నమ్మి

**(ఆ)** యేసుక్రీస్తును రక్షకునిగా స్వీకరిస్తారో

వారు ఉచిత **క్షమాపణను** మరియు **నిత్యజీవాన్ని** ఇప్పుడే పొందుతారు.
అనగా నీవు నీ సత్క్రియలు లేదా మతాన్ని నమ్మక, క్రీస్తు మాత్రమే రక్షించునని నమ్ముతూ, సిలువ మీద క్రీస్తు రక్తబలి నీ పాపాలకు పూర్తి మూల్యాన్ని చెల్లించిందని నీవు ఇప్పుడు అంగీకరిస్తున్నావు.







బైబిలులో **మనకొరకు** దేవుడు ఈ **వాగ్దానాలను** ఇచ్చాడు గనుక ఈ విషయంలో మనం **నిశ్చయత** కలిగివుండగలం.